జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం | 8 | జూన్ | 2025 ◆ పేజీలు : 4



## ఉదయ్ కుమార్ రెడ్డి ఉత్తమ పోలీస్ అధికారిగా గుర్తింపు పొందారు.

- ప్రభుత్వం ఇచ్చిన దానికి పూర్తిగా న్యాయం చేసి..ప్రశంసలు పొందారు.
- ఐపీఎస్ ఉదయ్ కుమార్ రెడ్డి పదవీ విరమణ సభలో ఖమ్మం సీపీ సునీల్ దత్.



**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి :** ఐపీఎస్ చేసి పదవీ విరమణ పొందిన దేవరపల్లి ఉదయ్కుమార్రెడ్డి పని చేసిన ప్రతీ చోట ఉత్తమ అధికారి గా గుర్తింపు పొందారని ఖమ్మం సీపీ సునీల్త్ అన్నారు. మెదక్ ఎస్పీ గా మిగతా 2 లో...





# త్యాగానికి ప్రతీక బక్రీద్...

## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు.

## ఎమ్మెల్యే రాగమయి.

**సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి ):** ముస్లింలకు అతి పవిత్రమైన పండుగ బక్రీద్ వేడుకలను పట్టణంలోని జవహర్ నగర్ లో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ముస్లింలు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ చాలా పవిత్రమైనదని, ప్రతి ఒక్కరు సంతోషంగా ఉండేందుకు నిరుపేదలందరికీ మాసం పంపిణీ చేసి అందరి సంతోషాలు ఉండే విధంగా జరుపుకునే పవిత్రమైన పండుగ అని అన్నారు. దీని వలన ప్రతి ఒక్కరిలో ఉదార స్వభావం,దాతృత్వం పెరుగుతుందని తెలియజేశారు. ముస్లిం ల అందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ఉన్నదని,అభివృద్ధిలో కచ్చితంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. అల్లా ఆశీస్సులు అందరు పై ఉండి మీరు కోరుకున్నది జరిగి,అభివృద్ధిలో ముందు ఉండి,మరొకరికి సాయం చేసే దిశగా ఉండాలని,అల్లా ఆశీస్సులు అందరు పై మెండుగా ఉండాలని వేడుకొన్నారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా,రఫీ, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, గ్రాండ్ మౌలాలి,ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



# విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చి దిద్దండి...

## ఎంఈఓ రాజేశ్వరరావు

**సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ బడి బాటలో భాగంగా సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంయుక్తంగా బడిబాట కార్యక్రమం శనివారం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖా ధికారి యన్ రాజేశ్వర రావు పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ మరియు అనేక ఇతర సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని తలిదండ్రులకు తెలిపారు. ఈ సౌకర్యాలు ఉపయోగించుకుని వారి పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దాలని కోరారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని మిగతా 2 లో...

## మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్

- రిమాండ్ కు తరలింపు పోలీస్ కమిషనర్




**సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి ):** విధినిర వహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హోటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హోటల్ యజమాని అయిన మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా,క్రైమ్ నెంబరు మిగతా 2 లో...

## స్టెప్ అప్ డాన్స్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా



**సత్తుపల్లి, జూన్ 07 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని కళాభారతి వేదికలో స్టెప్ అప్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఆటపాటలతోటి సందడి సందడిగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాన్స్ అకాడమీ సమ్మర్ క్యాంప్ చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఏదో ఒక కల,నైపుణ్యం కలిగి ఉండటం ఎంతో ఉపయోగమని, ఇలా క్యాంపులు ఏర్పాటు చేసి పిల్లలకు ఒక క్రమశిక్షణ మార్గం చూపించినవారు అవుతున్నారని స్టెప్ అప్ డాన్స్ అకాడమీ వాళ్లకు అభినందనలు తెలియజేశారు. అనంతరం డాన్స్ లో పాల్గొన్న చిన్నారులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు చిన్నారులు, మణి పాల్గొన్నారు.

## మీ పిల్లలను పాఠశాలలో చేర్పించండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండి

- 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పొ॥ జయశంకర్ బడిబాట అనే పేరుతో ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి , ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం చే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జి.పి.యస్) – కూచవల్లాల్ , ఖమ్మం అర్బన్ , ఖమ్మం జిల్లాలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి హాజరై మాట్లాడారు . నాణ్యమైన విద్యకు , సంపూర్ణ వికాసానికి నిలయాలు మన ప్రభుత్వ విద్యాలయాలు అని 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో ఆడ్మిషన్లు ప్రారంభమైనవి అని ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన కూడా ఉంటుందని డివిజన్ లో ఉన్న ప్రజలకు , పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు . అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన , విశాలమైన తరగతి గదులలో విద్యాబోధన , ఆటలు , పాటలు , సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యా బోధన , వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ , ఉదయం రాగిజావతో అల్పాహారం , ఉచిత మధ్యాహ్నభోజన పథకం అమలు , రాష్ట్రప్రభుత్వం వారిచే మౌళిక వసతుల కల్పన , ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ , 2 జతల యూనిఫామ్స్ , దాతలచే విద్యార్థులందరికీ నోటుపుస్తకాల పంపిణీ వంటి సదా అవకాశాలు ఉంటాయి కాబట్టి మీ పిల్లలను బడిలో చేర్పించండి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో హెచ్ఎం కట్ట వెంకటేశ్వర్లు , స్కూల్ టీచర్స్ డి పద్మాలత , కే సీత , కే రాంబాబు , బి సుకన్య , అంగన్వాడీ టీచర్స్ విజయ్ లక్ష్మి , సృజన , జానకి , ఏఎన్ఎం నాగమణి , డ్వాక్రా గ్రూప్ లీడర్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందుతుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

- వైరా సిఐ సాగర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** చింతకాని మండల పరిధిలోని గ్రామంలోని ఒక మైనర్ బాలికను వేధించిన కేసులో ఖమ్మం ఆర్బన్ మండలం, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన నిందుతుడు షేక్ ఇర్ఫాన్ పై చింతకాని పోలీస్ స్టేషన్ లో Cr.no.158/25,U/s.329(4),74,75,64r/w.62BNS,Sec.12 & 8 పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, శనివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వైరా సిఐ సాగర్ తెలిపారు.

# మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

102/2025 యు /ఎస్329(4), 296(b), 79, 189 (2) ఆర్/డబ్ల్యు 190 బిఎన్ఎస్ కేసు నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు,తన అనుచరులతో మరల హోటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హోటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హోటల్ నడవనివ్వనని హోటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని, న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హోటల్ వద్దకు వెళ్ళగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు (రాము) తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు మరియు అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ, దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్–103/2025 యు1 ఎస్74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 బి ఎన్ ఎస్ సీ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం 10మందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు.

## ఉదయ్ కుమార్ రెడ్డి ఉత్తమ పోలీస్ అధికారిగా గుర్తింపు పొందారు.

(మొదటి పేజీ తరువాయి...)

పదవి విరమణ పొందిన ఉదయకుమార్రెడ్డి కి తన సొంత గ్రామమైన ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని రామచంద్రాపురం గ్రామంకు తొలి సారిగా శనివారం వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం, పలికారు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కు సీపీ ముఖ్య అతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద –య్కుమార్రెడ్డి తో నాకు ప్రత్యేక అనుబంధం ఉందని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన దానికి పరిగా న్యాయం చేశారని అన్నారు. పనివిషయంలో మంచి అధికారిగా ప్రశంసలు పొందారని అన్నారు. అనేక స్థాయిలో పోస్టింగ్లు చేశారని అన్నారు. ఇన్ని రోజులు కుటుంబంకు దూరంగా ఉండాల్సి వచ్చిందని...ఇక నుంచి కుటుంబంతో పాటు గ్రామస్తులతో కలిసి ఉండొచ్చునని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన వారికి సమాజం పై అవగాహన ఉంటుందని అన్నారు. ఉద్యోగ అనంరతం సేవ చేయటంకు సరైన అవకాశం ఉందని అన్నారు. ఓ చిన్న గ్రామంలో ఇంత మంది విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారంటే ..ఈ గ్రామం చదువుకు ప్రాధాన్యత ఇస్తున్నారని అర్ధమైందని అన్నారు. ఈ కార్యక్రమం కు తనను అహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఉదయ్కుమార్రెడ్డి తో పాటు, గ్రామంలో పదవీ విరమణ పొందిన 36 మందికి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన శ్యాంప్రసాద్, శివసామిరెడ్డి, లక్ష్మయ్య, ఎల్. వెంకట్రామిరెడ్డి, గ్రామ పెద్దలు లంకెల మస్తాన్రెడ్డి, పల్లెబోయిన లక్ష్మినారాయణ, పల్లెబోయిన నాగేశ్వరరావు, జడ వెంకటేశ్వర్లు, బైరం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లిలో కబరస్తాన్ ఆక్రమణ

- 200 సంవత్సరాల సమాధుల ధ్వంసం
- మనోభావాలు దెబ్బతిన్నాయని ముస్లింల నిరసన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**పాలేరు జూన్07 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో కబరస్తాన్ (ముస్లింల స్మశాన వాటిక) స్థలాన్ని ఆక్రమించారని శనివారం ముస్లింలు నిరసన తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్ధన అనంతరం సమాధుల వద్ద నివాళులు అర్పించడానికి వెళ్లగా విషయం వెలుగులోకి వచ్చింది. ఈ సందర్భంగా ముస్లింలు మాట్లాడుతూ గత రెండు వందల సంవత్సరాలుగా చౌటపల్లి , పోచారం గ్రామాలకు చెందిన ముస్లింలు మృతి చెందిన వారిని ఇక్కడే ఖననం చేస్తూ వస్తున్నారు అని తెలిపారు. ఖబరస్తాన్ పక్కనే ఉన్న భూ యజమాని ఆక్రమించి సమాధులను జెసిబి లతో ధ్వంసం చేసి ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆక్రమించిన స్థలానికి ఫెన్సింగ్ కూడా చేయడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. వెంటనే ఆక్రమణలను తొలగించి స్థలం సరిహద్దులు గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ముస్లింలు కోరారు. ఆక్రమణలు తొలగించి చర్యలు తీసుకోవాలని సిపిఎం గ్రామ కార్యదర్శి కందాల





సుందర్ డిమాండ్ చేశారు.ఈ విషయంపై స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విన్నవించునున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లింలు మస్తాన్ ,మహమూద్, మీరా పాషా, ఖాజా పాషా ,జాన్ పాషా, అబ్దుల్ ఘని ,పాషా, అల్తాఫ్ ,జాఫర్, రషీద్, జాంగిర్ అలీ , ఖాసీం అలీ, నసీరుద్దీన్, నయీమ్ పాషా , ఖాదర్ పాషా ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు





**బోనకల్,జూన్07,(ప్రజా జ్యోతి):** మండల వ్యాప్తంగా శనివారం బక్రీద్ (ఈద్–ఉల్–ఫితర్)వేడుకలు ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ ఐనా ముష్టికుంట్ల గ్రామంలో బక్రీద్ పర్వదినం సందర్భంగా వాజిద్ నవాజును ఆచరించారు. ప్రత్యేక దువాను పాటించారు. ప్రార్ధన స్థలాలకు ముస్లిం సోదరులు చిన్నలు పెద్దలు అని తేడా లేకుండా పండగ రోజు కొత్త బట్టలతో బక్రీదు ప్రత్యేక నవాజ్ ను నిర్వహించారు.నవాజ్ అనంతరం ఒకరికొకరు ఈద్ శుభాకాంక్షలు తెలుపుతూ ఆ లింగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ షేక్ శుక్రు అహ్మద్, షేక్ రఫీ, మదర్ సాహెబ్, నాగుల మీరా, ఇలియాస్, ఆదాం, రంజాన్, ఇబ్రహీం, బాబు, జానీ మియా, మస్తాన్, జాన్ పాషా టైలర్, మీరా సాహెబ్, ఖాసిం, అబ్దుల్, ఖాసీం సాబ్, చాంద్, జిలాని పాల్గొన్నారు.

## విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చి దిద్దండి... ఎంఈఓ రాజేశ్వరరావు.

(మొదటి పేజీ తరువాయి...)

ఉపాధ్యాయులకు సూచించారు. ఎన్టీఆర్ నగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వీర్ల సరోజినీ గత నెల మే 31 తో రిటైర్ అయినప్పటికీ గ్రామ సభ బడి బాట కార్యక్రమంలో పాల్గొంటూ అడ్మిషన్స్ పెంచుతూ ఉపాధ్యాయ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు, సత్యనారాయణరెడ్డి , పద్మావతి, హరిలాల్ మరియు ప్రాథమిక పాఠశాలనుండి సుధాకర రెడ్డి, శేషు, నరసింహా రావు, వెంకటేష్, లక్ష్మీ కాంతమ్మ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో జి.ఎం నియామకం చేపట్టాలి

- సింగరేణి వార్షిక లక్ష్యం లో సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల ఉత్పత్తి.
- డైరెక్టర్ "పా" కు ఐఎన్టీయూసీ వినతి పత్రం.



**సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి).** జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసీ, జె.వి. ఆర్,సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీ లలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, పి.వి.ఎన్ ( సింగ రేణి ) కాలనీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరి యా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఐ.ఎన్.టి.యు.సి నాయ కులు కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) కి శనివారం వినతి పత్రం అందజేశారు. ముఖ్యం గా సత్తుపల్లి నుండి సుమారు పదిహే ను మిలియన్ టన్నుల (15) బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం, పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి. ఎం కార్యాలయం ప్రారంభించాలి. జే.వి. ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి. సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 4500మంది ఉద్యోగులకుటుంబాలు మరియు భూనిర్వాసితుల కుటుం బాల ఆరోగ్యం విషయమై జే.వి.ఆర్ డిస్పెన్సరీని అన్నివసతులతో ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలి. ఉద్యోగులు నివసించే పి.వి.ఎన్ కాలనీ ప్రారంభించి సుమారు నాలుగు సంవ త్సరాలు గడుస్తున్నప్పటికీ కమ్యూనిటీ హాల్,ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్, సూపర్ బజార్ వంటి మౌలిక సదుపా యాలు కల్పించాలి. కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన స్మశాన వాటిక కు ప్రహారీ గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలి. పి.వి.ఎన్ కాలనీ సత్తు పల్లి పట్టణానికి శివారులో ఉండటం వలన భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి. సత్తుపల్లి లో వై జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై జంక్షన్ నుండి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు వేపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందిం చి తొందరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని డైరెక్టర్ (పి అండ్ పి) హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు,కా ర్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## మల్లీడి కొండ్రు కుటుంబాల వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందిన మల్లీడి నిర్మల కుమారుడు సాయి రాహుల్ వివాహం, నేల కొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన కొండ్రు కోమలి కుమార్తె సాయి నవ్యశ్రీ తో శుక్రవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో నిండి ఉండాలని ఆకాంక్షించారు. వధూవరుల కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా ముచ్చటించిన నామ వారి సోదరులు నామ సీతయ్య, నామ కృష్ణయ్య , సోదరి తులసమ్మ, అడ్వకేట్ పోట్ల మాధవరావు ల తో కలసి వధూ వరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, కోలేటి నవీన్, మాలంపాటి మధు, నామ సాయిరాం, వాకదాని కోటేశ్వరరావు, రేగళ్ల కృష్ణప్రసాద్, జీఎన్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి బడిబాట




**సత్తుపల్లి జూన్07(ప్రజా జ్యోతి)** .పట్టణంలోని 18వ వార్డు అంగనవాడి కేంద్రంలో టీచర్ పాణెం రాణి ఆధ్వర్యంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరములు పూర్తయిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యగారి పాట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందపాటి వేణుగోపాల్ రెడ్డి, గుడిపాడు ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు రత్నారాజు, ఆయా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యం

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు
- విజయవంతంగా జరిగిన మెగా మెడికల్ క్యాంపు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక మనిషి తన జీవితంలో ఆనందంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రధమ కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం వుంది అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం ( BVK) ఆధ్వర్యంలో జరిగిన బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజలకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియాడారు. గత ఎనిమిది సంవ త్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందించడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అందిస్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈ మెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్లు అళనే ప్రవీణ్ కుమార్ , యాలమూడి వినిషా , యాలమూడి వినోద్, సి భారవి, కొల్లి అనుదీప్, జి రాజేష్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు , పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, ఎం శివనారయణ,ఎస్.కె అఫ్జల్ , రామారావు, పి వాసు, వాసిరెడ్డి వీరభద్రం , నాగేశ్వరరావు, సిహెచ్ భద్రం, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## సంక్షేమమైనా సహాయమైనా పొంగులేటి ముందంజ






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సంక్షేమమైనా సహాయమైనా అందించడంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముందంజలో ఉంటారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెం ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన 20మంది వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరుపున సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దరిచేర్చుతూనే ఇంకోవైపు తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అంది స్తున్నారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లోనూ ఈ కార్యక్రమాలు కొనసా గుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, బాణోతు కిశోర్, భూక్యా సురేష్ నాయక్, బండి జగదీశ్, అజ్మీరా అశోక్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, కందుకూరు వెంకట నారాయణ, యాకుబ్, తిప్పిరెడ్డి వీరా రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేశ్ , బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బారుగూడెంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ పెన్సింగ్ ధ్వంసం చేసిన బాధితుడు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు.



**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి :** విద్యుత్ సబ్ స్టేషన్ స్థలం తమద ని...తనను మోసం చేశారని బాధితుడు శనివారం సబ్ స్టేషన్ పెన్సింగ్ ను ధ్వంసం చేసి... స్వాధీనం చేసు కునేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు..బాధితుడు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేల కొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన ఆకుల నర సింహారావు గత 11 ఏళ్ల క్రితం గ్రామంలో నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్ కు అవసరమైన స్థలం ను ఇచ్చిన సమయంలో ఉద్యోగం ఇస్తామని చెప్పి..తరువాత మోసం చేశారని బాధితుడు ఆరోపించారు. నాలుగేళ్లగా సబ్‌స్టేషన్ లో వెట్టి చాకిరి చేయించుకుని వేతనాలు కూడ ఇవ్వలేదని...పైగా తొలిగించారని ఆరోపించారు. తనకు న్యాయం కోసం అధికారుల చుట్టూ తిరిగితే అపహస్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు: అందుకు తన భూమి ని స్వాధీనం చేసుకునేందుకు శనివారం సబ్ స్టేషన్ పెన్సింగ్ రాళ్ల ను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని బాధితుడు ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడు నరసింహారావు మా ట్లాడారు...వారం రోజుల లో తనకు న్యాయం చేయకపోతే నా భూమి వరకు సబ్ స్టేషన్ లోకి వెళ్లి హద్దులు ఏర్పాటు చేసుకుంటానని హెచ్చరించారు.

# గౌడ ఆత్మీయ సమ్మేళనంకు తరలిరావాలి

- 9 న పీసీసీ అధ్యక్షుడు మహేష్కుమార్ రాక





**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి:** ఈ నెల 9 ఖమ్మం లో జరిగే గౌడ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కు అధిక సంఖ్యలో తరలిరావాలని గోపా జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలం లోని నేల కొండపల్లి, సింగారెడ్డిపాలెం, బైరవునిపల్లి తదితర గ్రామాలలో శనివారం కరప్రతాల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నేలకొండపల్లి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఈ నెల 9 న రఘునాథపాలెం లో గౌడ కమ్యూనిటీ హాలు నిర్మాణం కు శంఖుస్థాపన ' చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్కుమార్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు –హజరువుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర సమావేశంలో సంఘం రాష్ట్ర నాయకులు తిరుమలరావు, కాసాని నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బొలగాని శ్రీనివాస్, పోలంపల్లి నాగేశ్వరరావు, అనంతు సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, రాంభాస్కర్, జెర్రిపోతుల నాగమురళీకృష్ణ. బండి పుష్పలత, మేకపోతుల సురేష్, గుండు మహేష్, ఎడవల్లి వెంకటేష్, కాసాని మహేష్గౌడ్, హరితేజ, సైదులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయ పడే మనసు అలవర్చుకోవాలి

- ఎస్సై కూచిపూడి జగదీష్

**తిరుమలాయపాలెం, జూన్ 07, ప్రజా జ్యోతి :** స్వార్థం, అసూయ, రాగ ద్వేషాలను విడిచిపెట్టి ప్రతి వ్యక్తి త్యాగానికి ప్రాముఖ్యత ఇచ్చి సాటి మనిషికి సహాయం చేసే మనసు అలమరుచుకోవాలని ఎస్ఐ కూచిపూడి జగదీష్ అన్నారు. మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులను కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని వారికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనసుల్లో స్వార్థం ద్వేషం విడనాడి సాటి మనిషికి సహాయపడే మనసు అలవర్చుకోవాలని ఆయన కోరారు. హిందూ ముస్లింలు స్నేహ పురకంగా ఉంటూ మనసుల మధ్య త్యాగరీతిని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. బక్రీద్ పండుగ ఉద్దేశం బక్రీద్ సారాంశం. హజ్రత్ ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను జరుపుకుంటారన్నారు. త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగ స్ఫూర్తిగా సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ మసీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ సైదా మదర్ సాబ్ సయ్యద్ ఇమామ్ షేక్ ఇబ్రహీం షేక్ జబ్బర్ డీలర్ సయ్యద్ మదర్ చందు తదితరులు పాల్గొన్నారు.



# గౌడ ఆత్మగౌరవ సభ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక గత 30 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం సోమవారం రోజున శంకుస్థాపన కార్యక్రమంతో ఖమ్మం జిల్లా గౌడ కులస్తుల కల నెరవేరబోతుందని మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. శనివారం తుమ్మల క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాలసాని మాట్లాడుతూ. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు రఘునాథపాలెం పాలెం సబ్ స్టేషన్ ఎదురుగా గౌడ ఆత్మ గౌరవ సభ నిర్వహిస్తున్నామని ఆ సభకు ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని కావున ఖమ్మం జిల్లాలో ఉన్న గౌడ, గోపా, కల్లుగీత కార్మిక సంఘం, గీత పారిశ్రామిక సహకార సంఘాలు, సభ రాజకీయాలకతీతంగా కొనసాగుతుందని కావున బాంధవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ భవన నిర్మాణానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఎనలేనిదని ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఒక్క సంవత్సరంలోనే కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. పొన్నెకల్లు నుంచి రఘునాథపాలెం వరకు ర్యాలీ కొనసాగుతుందని , సభ స్థల ఏర్పాట్లు అన్ని పూర్తి కాబడ్డాయని, కావున గౌడ సోదరులు ర్యాలీలో పాల్గొని మంత్రులకు ఘన స్వాగతం పలకాలన్నారు. గతంలో ప్రభుత్వం దాన్వాయిగూడెం లో ఈత చెట్లు పెంచుకునేందుకు 5 ఎకరాల స్థలం కేటాయించిందని దాని ద్వారా వచ్చే కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘాలకు కేటాయించామన్నారు. తెలంగాణ ప్రభుత్వం గౌడుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాసరావు గౌడ్, మార్కం లింగయ్య గౌడ్ , అంబాల వెంకటేశ్వర్లు గౌడ్ ,మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ గౌడ్, గోపా గౌరవ అధ్యక్షులు గుడిద శ్రీనివాసరావు గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బోడ పట్ల సుదర్శన్ గౌడ్, కోసూరి శీను గౌడ్ గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరరావు గౌడ్, పట్టణ అధ్యక్షుడు వాసు గౌడ్, సింగం జనార్దన్ గౌడ్, రడం సురేష్ గౌడ్, కప్పల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా పూర్తి చేసుకోవాలి





**నేలకొండపల్లి, జూన్ 7 ప్రజా జ్యోతి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకోవాలని నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్నలు సూచించారు. మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శనివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చొరవ తో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఇళ్ల ను మంజూరు చేస్తారని తెలిపారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేని బీఆర్ఎస్. నాయకులకు మాట్లాడే అర్హత లేదని అన్నారు. రాష్ట్రం ను అప్పుల పాలు, చేసి వెళ్లితే... ఏడాదిలోనే ప్రగతి చేసి చూపించామని పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తీరుతామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. అర్హత ఉన్న ప్రతీ . పేదోడికి ఇంటిని మంజూరు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటి సభ్యులు సుభాన్, దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, జెర్రిపోతుల సత్యనారాయణ, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల అంజిని, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, జానెడ్డి, అనంతు సత్యనారాయణ, మల్లయ్య, నాగరాజు, సామాల కోటేశ్వరరావు, ఐతనబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- యువ చైతన్య సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపిన ఎస్సై వెంకన్న,పొన్నం

**బోనకల్, జూన్ 07, (ప్రజాజ్యోతి) :** ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, మద్యం మొదలగు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర శనివారం 9వ రోజు మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా వారికి స్థానిక సిపిఎం మండల కమిటీ,డివైఎఫ్ఐ మండల కమిటీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీలు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు,బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిలి వెంకన్న, సిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారుదులకు అభినందనలు,సంఘీభావ సందేశం తెలిపారు,ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న మాట్లాడుతూ యువత గంజాయి,డ్రగ్స్,మద్యం మొదలగు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు,కష్టపడి చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు, చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి అనగాని వెంకటేష్, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు చేడే వెంకటేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు గుగులోతు రామకృష్ణ, బోనకల్ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, బూర్గుల అప్పచారి, బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, గంగుల శివ, కాంగ్రెస్ పార్టీ బోనకల్ గ్రామ యువజన సంఘం సహాయ కార్యదర్శి మల్లెల ఉపేంద్ర,అంబటి సంపత్,ఏసుపోగు బాబు, ఉప్పర గోపి,దారగాని కృష్ణ,కొమ్మినేని సీతారాములు, కిచోక యశ్వంత్ తదితరులు యువ చైతన్య సైకిల్ యాత్ర రథసారధులకు అభినందనలు, సంఘీభావం తెలియజేశారు.

